# అంకితం

-ఆర్. శశికళ



**ఈ సమయంలో కవితా టీచర్ ఇక్కడ ఉంటే? అమ్మా, నాన్న కళ్ళల్లో ఆ వెలుగును, సంతోషాన్ని చూసేందుకు కూడా లేదు. ఇక్కడ ఇంత మంది మధ్యలో ఏదీ చెప్పలేని వేదన, ఒంటరితనం- నాలో నేనే సతమతమవుతున్నాను.**

"ఏందిరా మురళీ' అట్లున్నావు? ఆముదం త్రాగినట్లు ఫోస్ పెట్టావు. అదే నేనయితే యమ యంజాయ్ చేసేవాన్ని" రమణ. ఇంతలో రఘు గట్టిగా కుదిపాడు మురళీ నీ పేరే మైక్‌లో విన్పడుతోంది. మురళీ... మురళీ... అనంతపురం... లాల్‌బహదూర్ స్టేడియం కిక్కిరిసి ఉంది. తల్లి, దండ్రులు, పిల్లలు, అధికార్లు, పోలీస్ బందోబస్త్. సి.యం. ప్రోగ్రామ్ అంటే మాటలా? మజాకా?

తడబడుతూ కలలో నడిచినట్లు స్టేజీ దగ్గరికి వెళ్ళాను. సి.యం. చేతుల మీదుగా ప్రతిభా అవార్డు అందుకొన్నాను. తనిప్పుడు సి.బి.ఐ.టి విద్యార్థి. ఏవేవో జ్ఞాపకాలు, చెప్పలేని ఉద్వేగం... చేత్తో మెడలోని గోల్డ్ మెడల్ తడుముకొన్నాను. సర్టిఫికెట్ మందంగా, పెద్దగా ఉంది. కళ్ళు మసగ్గా ఉన్నాయి. సంతోషమో, దుఃఖమో అర్థంకాని స్థితిలో ఉన్నాను. సంవత్సరానికి ఒకసారి ప్రభుత్వమే 20,000రు. ఇస్తుంది. ఇంక తన చదువుకు ఆటంకం ఉండదు. ఎలాగో రూంకొచ్చి పడ్డాను. స్నేహితుల అల్లరి చెవికెక్కడం లేదు.

★ ★ ★

మనసు వద్దన్నా కవితా టీచర్ జ్ఞాపకాల వైపు పరిగెడుతోంది. తల్లిదండ్రుల అర్ధాకలి బ్రతుకు కళ్ళెదుట సాక్షాత్కరిస్తోంది. 10 ఎకరాల పొలం, రెండు ఎకరాల చేను ఉన్నా పొట్ట చేతపట్టుకొని పూర్లవెంట తిరిగే వ్యవసాయ కూలీలు. చేయగల్గినన్నాళ్ళు మొదట కష్టం చేశాడు తండ్రి కుళ్ళాయప్ప. అరవై ఏండ్ల వయస్సులో వాచ్‌మెన్ డ్యూటికి కుదురుకున్నాడు. తల్లి అక్కడో స్వీపర్ ఉద్యోగం చేస్తోంది. ఇప్పుడు టౌన్‌లోనే ఉన్నారు. వాళ్ళు రాలేదు ఇక్కడికి. అంత శక్తి లేదు. ఎక్కడో అప్పు తెచ్చి చేర్చినాడు. ఈ కాలేజీలో సీటు అంటే మాటలా అన్నారు అందరు.

'ఇంజినీరింగ్ స్టూడెంట్ వారా నువ్వు? వెకిలి నవ్వులు, జేబులో పైసా డబ్బు లేదు... హి... హి... పైసలు పెట్టుకోవాలని తెలీదా... అబ్బబ్బ ఏం డ్రస్సేసినాడన్నా... రోయ్. ఫోరా రేపు జేబులో డబ్బులు పెట్టుకొని రావాలి తెల్సిందా! సీనియర్ల వెకిలి నవ్వులు... ర్యాగింగ్... అట... తనవైపు తాను పరామర్శగా చూసుకొన్నాను. నెల రోజులు ఇలాంటి మాటలు వింటూ బాధపడ్డాను. తను పడ్డ బాధల ముందర ఇది ఏపాటిది? కోపం- అసహనం స్థానంలో చిరునవ్వు చోటుచేసుకుంది. తనలాగా చదువుకొని వచ్చి వుంటే వీళ్ళు ఇలాంటి మాటలు మాట్లాడగలిగేవారా?

★ ★ ★

ప్రొద్దుట వండుకొన్న అన్నం తిన్నాం. నిద్ర పట్టలేదు. సాపపై అటు ఇటు పొర్లుతూనే ఉన్నాను. రఘు! ఏంరా ఇంకా నిద్ర పోలేదా?' అడిగాడు. వెంటనే నిద్రలోకి జారుకొన్నాడు. కానీ, నేను... దాడితోట జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతిలో ఉన్నాను. రెండురోజుల్లో పరీక్ష ఫీజు కట్టాలి... లేకుంటే తనింక చదువుకు దూరం... అక్క నాగమణి చదువు ఐదులో ఆగిపోయింది. ఇప్పుడు అమ్మతోపాటు కూలీకి పోతోంది. కూలి దొరకటం కష్టంగా ఉంది. పొలాలు ఎండిపోతున్నాయి. అక్కడక్కడా నీటి వసతి ఉన్నచోట్ల తోటలు పెట్టుకొన్నారు పెద్ద రైతులు. వరుస కరువులు. మైళ్ళ దూరం వెళ్ళి మంచినీళ్ళు తెచ్చుకోవాలి.

★ ★ ★

తమ్ముడు రమేష్ 6వ తరగతి చదువుతున్నాడు. వాడు 10వ తరగతిలోకి వచ్చేంతవరకూ ఏం ఢోకా లేదు. తన చదువుకొనసాగితే ఏదో ఒక ఉద్యోగం దొరుకుతుంది. ఇటువంటి కష్టాలు ఇంక తమకు ఉండవు... నాలుగు బోర్లు వేయించినాడు తండ్రి. అప్పులు, అప్పులు. బొమ్మలాటపల్లి వదిలి దాడితోట చేరినారు. అక్కడ కూలీ పనులు కూడా దొరకలేదు. పది ఏండ్లుగా వర్షాలు లేవు.

★ ★ ★

మళ్ళీ ఇటు పొర్లాను- కదుల్తూనే ఉన్నాను. నిద్ర రాలేదు. మళ్ళీ ఆలోచనలు...

ఆరోజు సాయంత్రం ఫైన్‌తో చివరి రోజు పరీక్ష ఫీజు... తల్లి, తండ్రీ స్పష్టంగా చెప్పేశారు. మావల్ల కాదురా, ఎవరూ అప్పుకూడా ఇవ్వలేదురా అన్నాడు తండ్రి చేతులు నలుపుకొంటూ- దీనంగా ఉంది ఆయన ముఖం.

స్నేహితులంతా ఓదారుస్తున్నారు- తను ఏడుస్తున్నాడు. తెచ్చుకొన్న చింతొక్కు అన్నం. ముద్ద నోట్లోకి పోవటం లేదు. రాజు గసపోస్తూ పరిగెత్తుకుంటూ వచ్చాడు. అక్కడికి. 'ఒరేయ్... మురళీ కవితా టీచర్ వస్తోందిరా ఇటు- ఉష్- ఏడ్వద్దు..' అన్నాడు గుస గుసగా...

టీచర్ అక్కడికి వచ్చింది. 'మారెప్ప చెప్పాడు, మురళీ ఏడుస్తున్నాడంట. ఎందుకు? ఎవరన్నా ఏమన్నా అన్నారా? అడిగింది.

అసలు కవితా టీచర్‌కు ఇంకేం పని లేదా? అందర్నీ ఒక కంట కనిపెడుతూనే ఉంటుంది.

స్నేహితులంతా ఓదారుస్తున్నారు- తను ఏడుస్తున్నాడు. తెచ్చుకొన్న చింతొక్కు అన్నం. ముద్ద నోట్లోకి పోవటం లేదు. రాజు గసపోస్తూ పరిగెత్తుకుంటూ వచ్చాడు. అక్కడికి. 'ఒరేయ్... మురళీ కవితా టీచర్ వస్తోందిరా ఇటు- ఉష్- ఏడ్వద్దు..' అన్నాడు గుస గుసగా...

